విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 04 సెప్టెంబరు 2024 8 పేజీలు

భారీ సాయం

- విజయవాడ వరదబాధితులకు తూ.గో. జిల్లా నుంచి రెండో రోజు లక్షా 9వేల ఆహార పొట్లాలు
- 14 వాహనాల ద్వారా 40 వేల అల్పాహారం ప్యాకెట్లు
- జిల్లా నుంచి 58 వాహనాలు
- కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : విజయవాడ వరద ప్రాంతంలోని బాధితులకు పునరావాస కార్యక్రమాల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా నుండి 53 వేల మందికి ఉదయం భోజనాల నిమిత్తం 20 వాహనాల ద్వారా ఆహారాన్ని సేకరించి పంపించినట్టు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాతృత్వ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, రాజమండ్రి ఆర్డీవో, పౌర సరఫరాలు, జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్యం, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, రెవిన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులు పాల్గొని సేకరణ ప్రక్రియను పర్యవేక్షించినట్టు తెలిపారు. రెండోరోజు కూడా విజయవాడకు ఆహారం, త్రాగునీరు, బ్రేడ్‌లు, పాలు, బిస్కెట్స్, తదితరాలు దాతల, కాంట్రాక్టర్లు, వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు సహకారంతో పంపించామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, రెవిన్యూ, పౌర సరఫరాల, ఇతర శాఖ అధికారులు చొరవ తీసుకుని సేకరించడం జరిగిందన్నారు. రాత్రి సమయంలో భోజనాల ను అందజేసేందుకు 56,500 ▶మిగతా 2లో

నిత్యావసర ధరల్ని తగ్గించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో యావత్ ప్రజానీకం దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారని తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి 14 రకాల నిత్యావసరాలను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం భీమవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద అధిక ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ▶మిగతా 2లో

బాధితులకు మంత్రుల అండ

ముంపు ప్రాంతాల పరిశీలన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విజయవాడలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పడంతో సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రజలకు అండగా వారికి అందుబాటులో ఉంటున్నామని రాష్ట్ర పర్యాటక సంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రి కందుల దుర్గేష్.. దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరాం కృష్ణ, స్థానిక నాయకులు అధికారులతో కలిసి విజయవాడలో ముంపునకు గురైన ప్రాంతాలు మైత్రి నగర్, జయప్రకాష్ నగర్, సున్నపు బట్టీలు, క్రీస్తురాజపురం, అరుణ్ నగర్, గంగిరెద్దుల దిబ్బ ప్రదేశాలలోని ప్రజలకు అందిస్తున్న సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ముంపునకు గురైన బాధితులకు ధైర్యాన్ని చెబుతూ, యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు సహాయ సహకారాలు అందించేలా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దించి సహాయక పునరావాస కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు.

వరద ప్రాంతాల్లో సీపీఐ బృందం

విశాలాంధ్ర-నూజివీడు: భారీ వర్షాలకు వరద ఉధృతి ఎక్కువ కావడంతో గండిపడి నూజివీడు పట్టణాన్ని అతలాకుతలం చేసిన పెద్ద చెరువును, ముంపునకు గురైన ప్రాంతాలను మంగళవారం సీపీఐ ఏలూరు జిల్లా నాయకత్వం పరిశీలించింది. ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, జిల్లా రైతు సంఘం నాయకులు రాయంకుల లక్ష్మణరావు, కూచిపూడి నాగేశ్వర రావు, పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు తదితరుల బృందం వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. తొలుత పెద్ద చెరువు గండి ప్రాంతాలను పరిశీలించిన నేతలు వరద వల్ల కోల్పోయిన గృహాలను పరిశీలించి గృహాలు కోల్పోయిన బాధితులతో పాటు వరద వల్ల తమ దుకాణాలను నష్టపోయిన వ్యాపారులతో మాట్లాడి వారికి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. స్థానిక లారీ అసోసియేషన్ వద్ద దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి నష్టం వివరాలు తెలుసుకున్నారు. అదే ప్రదేశంలో ఉన్న ఉల్లి దుకాణదారు తన దుకాణం అంతా నీటి మునిగి భారీ స్థాయిలో నష్టం వచ్చిందంటూ నాయకుల వద్ద వాపోయాడు. తన షెడ్ లో ఉన్న కార్లు సైతం కొట్టుకుపోయాయని మెకానిక్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఓ పండ్ల వ్యాపారి తన దుకాణంలోకి అమ్మకానికి తెచ్చుకున్న సుమారు రూ. 50 వేల సరుకు నీటిలో కొట్టుకుపోయిందని తన గోడు వెళ్ళబోసుకున్నాడు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. గృహాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. మరోసారి ఇలాంటి ఉపద్రవం జరగకుండా పెద్ద చెరువు గట్టును బలోపేతం చేయాలని, వరద నీటికి నష్టపోయిన ఆయకట్టు రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వరద వల్ల ధ్వంసమైన రహదారులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గట్టును బలోపేతం చేయాలని, వరద నీటికి నష్టపోయిన ఆయకట్టు రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వరద వల్ల పాడైపోయిన రహదారులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కృష్ణచైతన్య కోరారు.

వస్తున్నా...వస్తున్నా

- వినాయక చవితికి ముస్తాబవుతున్న గణనాథులు
- మట్టి విగ్రహాలను వినియోగించాలంటున్న పర్యావరణ ప్రేమికులు
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: గణనాథుడంటే చిన్న పెద్ద అందరికీ ఇష్టమే. వినాయక చవితి పండుగను ఇంటిల్లి పాది ఆనందోత్సాహాలతో జరుపుకోవడం రివాజు. ఎక్కడో మహారాష్ట్రలో స్వాతంత్రోద్యమం స్ఫూర్తిని నింపేందుకు స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర తిలక్ పిలుప మేరకు ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు కాలక్రమంలో దేశమంతా వ్యాపించాయి. జిల్లాలో కూడా గత 50 సంవత్సరాల నుంచి తొలుత ▶మిగతా 2లో

‘ తొలుత ఆయన పేరు చెప్పందే ఏ పూజ కూడా ప్రారంభం కాదు.. ఆదిదంపతులకు ప్రథమ సంతానమైన వినాయక చవితి కూడా భారతీయ ప్రజలకు తొలి పండుగ.ఈ మొదటి పండుగ వినాయక చవితిని ఘనంగా నిర్వహించుకునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమవుతున్నారు. ఊరువాడ వినాయక మండపాలు సిద్ధమవుతున్నాయి.ప్రతిఏటా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడవద్దని పర్యావరణవేత్తలు చెబుతున్నప్పటికీ ఆకర్షణీయంగా ఉండడంతో వాటికే డిమాండ్ అధికంగా ఉంది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పిఓపి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నప్పటికీ తమకు మిగిలేది కొంచమేనని తయారీదారులు అంటున్నారు. ఇటీవల మట్టితో కూడా భారీ గణనాథులు విగ్రహాలు తయారీ ప్రారంభం కావడం శుభపరిణామం.’

తుపాను హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు

విశాలాంధ్ర-లింగపాలెం: తుపాను పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో లింగపాలెం మండలంలో అధికారులు అప్రమత్త మయ్యారు. తహసీల్దార్ నజీమ్ ముందస్తు చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితులు అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటు న్నారు. దీనికి సంబంధించి మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ, పంచాయతీ, పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు.వర్షం పడుతున్న సమయంలో పూర్తిగా ప్రయాణాలు ఆపివేయాలని తెలిపారు. రహదారులకు గుంటలు పడటం, రహదారులకు ఇరువైపుల చెట్లు ప్రమాదంగా ఉండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లింగపాలెం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తమ్మిలేరు కాలువ పరివాహక గ్రామాలలో ముందస్తు చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ కొనిజర్ల, యడవల్లిలో పర్యటించి సిబ్బందికి, ప్రజలకు పలు సూచనలు చేశారు.

ముత్తారెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర-కామవరపుకోట: చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో శస్త్ర చికిత్స చేయించు కుని ఎర్రంపల్లి స్వగ్రామానికి చేరుకున్న సంగతి విధితమే. మంగళవారం కామవరపుకోట తెదేపా నాయకులు ఎర్రంపల్లిలోని ముత్తారెడ్డిని కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, మాజీ పంచాయతీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్యనారా యణ, కామవరపు కోట తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు నూతి రాటాలు, హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొబ్బిలి దాన్ దివాకర్, చింతపల్లి నాగు, మధు తదితరులు పాల్గొన్నారు.

ముంపు పొలాల పరిశీలన

విశాలాంధ్ర- పాలకోడేరు: ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పాలకోడేరు మండలం మోగల్లు, గరగపర్రు గ్రామాలలో ముంపునకు గురైన వరి పొలాలను కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపునకు గురైన వరి చేలకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పిచికారీ చేయవలసిన మందుల గురించి రైతులకు వివరించారు. నీట మునిగిన పొలాలు త్వరగా పుంజుకోవడానికి ఐదు సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా,ఒక కిలో ఎం ఒ పి పై పాటుగా వెయ్యాలని, తరువాత లీటరు నీటికి రెండు గ్రాముల కార్బండిజం, మాంకోజెబ్ కలిపి పిచికారి చేయాలన్నారు.పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల ఎం ఓ పి పైపాటుగా వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుని నష్టం చాలావరకు తగ్గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి వి.నారాయణ రావు,గ్రామ వ్యవసాయ సహాయకులు కే.సూర్య కృష్ణ, బి.ఎల్. స్వరూపరత్నం రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ , తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి విశ్వనాథ్ అన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గ్రామ కార్యదర్శులతో పారిశుద్ధ్యం, తాగునీరు సరఫరా పలు అంశాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో కచ్చాడ్రైన్లు పొంగడం వర్షం నీరు నిలవ ఉండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు దీనిపై గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముదినేపల్లి మండలంలో పారిశుద్ధ్య పరిరక్షణ , తాగునీటి సరఫరా భేషుగ్గా ఉందన్నారు.వర్షాల కారణంగా గ్రామాల్లో, కాలనీలో, లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు చేరడంతో నీటిని బయటకు తరలించడం జరుగుతుందన్నారు. మండలంలో కోతులు , కుక్కలు బెడద తమ దృష్టికి వచ్చిందని ప్రజలు ఇబ్బందులను దృష్టించి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి. మల్లేశ్వరి , ఇఒపిఆర్డీ దూలం లక్ష్మీనారాయణ , గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలి

(1వ పేజీ తరువాయి)

మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా కోనాల మాట్లా డుతూ ధరలను తగ్గించలేని పాలకులకు పాలించే అర్హత లేదన్నారు. వంద రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని పదేళ్ల క్రితం గద్దెనెక్కిన మోదీ కార్పోరేట్ల అనుకూల విధానాల ఫలితంగానే గత పదేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు పదిరెట్లు పెరిగాయని విమర్శిం చారు. ప్రజానీకంపై ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావం చూపుతున్న పెట్రో, డీజిల్, వంట గ్యాస్ ధరలను నియంత్రించాలని కోనాల డిమాండ్ చేశారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ అధికారమే పరమావధిగా ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు.వంద రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తామన్న మోదీ మాటలు గాలిలో కలిసిపోయాయన్నారు. తక్షణమే ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ ఎన్.ఎస్.ఎస్.వి.ప్రసాదు కు అంద చేశారు. ధర్నాకు సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, వై.వి ఆనంద్, కిలారి మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు వీరవల్లి బాబ్జీ, ఎం.రామకృష్ణ, ఎల్లా రాము, నారాయణ, కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

భారీ సాయం

(1వ పేజీ తరువాయి)

ఫుడ్ ప్యాకెట్స్ సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 20 వాహనాలు ద్వారా సరఫరా చేసిన 53000 ఆహార పదార్థాలు. తిరుమల స్కూల్స్ పదివేల ప్యాకెట్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా 12500 ప్యాకెట్లు, గైడ్ కళాశాల ద్వారా 1500, జీఎస్ఎల్ ద్వారా 2500, హోటల్ అసోసి యేషన్ తరపున 2500, సినిమా అసోసియేషన్ తరపున 1000, సినిమా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ తరపున 1000, ఓఎన్జీసి తరు పున 5000, అసోసియేషన్ తరపున 2000, ఇస్కాన్ ఆధ్వర్యంలో 5000 , రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాంట్రా క్టర్లు 10000 ఫుడ్ ప్యాకెట్స్, 50,000 బిస్కెట్ ప్యాకెట్లు పంపించామన్నారు. రాత్రి భోజనం సదుపాయం కోసం జిల్లా నుంచి 24 వాహనాలు ద్వారా 56 వేల 500 ఫుడ్ ప్యాకెట్స్ సిద్ధం చేశామన్నారు. ఆదిత్య కాలేజీ 5000 ప్యాకెట్లు, ప్రైవేటు స్కూల్స్ 5000, ఆర్డీవో రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ల ద్వారా 20000 ప్యాకెట్లు , ఐఎంఏ అసోసియేషన్ 2000 ప్యాకెట్లు, పెట్రోల్ బంక్ అసోసియేషన్ 1500 ప్యాకెట్లు , జీఎస్ఎల్ ప్యాకెట్లు నీసీ వేలు వెన్ను 5000 ప్యాకెట్లు, లెనోవా డెంటల్ కాలేజీ ప్యాకెట్లు ఇండస్ట్రీస్ 1500 ప్యాకెట్లు , వెస్ట్ గోనుగుడు ఐఎస్టిఎస్ ఉమెన్ కాలేజీ 1000 ప్యాకెట్లు, హార్లిక్స్ ఫ్యాక్టరీ 7000 ప్యాకెట్లు జిల్లా సహకార సంస్థ అధ్వర్యంలో కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో 2500 ప్యాకెట్లు సేకరించామన్నారు. కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం కింద 14 వాహనాలు ద్వారా 40 వేల ప్యాకెట్లు, ఎస్ ఆర్ కే క్యాటరింగ్ 7000 ప్యాకెట్లు, హోటల్ శ్రీ కేస్ పదివేల ప్యాకెట్లు, సిహెచ్ వెంకటరమణ కొవ్వూరు 5000, లక్ష్మీ హాసిని క్యాటరింగ్ 3000, ప్రసాద్ కేటరింగ్ 5000, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ 10,000 ప్యాకెట్లు సిద్ధం చేసి పంపినట్టు కలెక్టర్ తెలిపారు.

వస్తున్నా...వస్తున్నా

(1వ పేజీ తరువాయి)

పట్టణాలలో ప్రారంభమైన బహిరంగ గణేష్ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ప్రస్తుతం గ్రామ గ్రామంలో వీధి వీధినా జరుగుతున్నాయి. కులాలకు మతాలకు అతీతంగా అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొంటూ గణనాధుని సేవించు కుంటూ ఆయన కృపకు పాత్రులవు తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలుగా పిలుచు కుంటూ ప్రజలు ఎంతో ఉత్సాహంతో నిర్వహిస్తున్నారు. వీధి వీధిలోను గణేష్ విగ్రహాల ప్రతిష్టకు రంగం సిద్ధమవుతోంది.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు డిమాండ్

వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమైన తొలినాళ్లలో మట్టితో చేసిన విగ్రహాలతోనే ఉత్సవాలు జరిగేవి.అయితే సినిమా సెట్టింగ్ లలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఒపి) వాడకం వచ్చిన తర్వాత గణేష్ విగ్రహాలు కూడా పి.ఓ.పి.తో తయారు చేయడం ప్రారంభ మైంది. మట్టితో చేసిన విగ్రహాలతో పోలిస్తే పి.ఓ.పి.తో తయారైన విగ్రహాలు మరింత నాణ్యతగా ఉండటం, ఫినిషింగ్ అద్భుతంగా ఉండడం, విగ్రహాలు కూడా ఆకర్షణీగా ఉండడంతో అందరూ వాటి వైపే మొగ్గు చూపారు. నిమజ్జనం అనంతరం మట్టి విగ్రహాలు సులువుగా కరిగిపోతుండగా పిఓపి విగ్రహాలు అంతా సామాన్యంగా కరగకుండా పర్యావరణానికి తీరని చేటు కలిగిస్తుండడంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి విగ్రహాల ఏర్పాటుకే పిలుపు ఇవ్వడం జరుగుతుంది. రాజస్థాన్ నుంచి వస్తున్న సాంప్రదాయ వృత్తిదారులు పి.ఒ.పి. విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు.ఏలూరు నగరం, శివారు లలో జిల్లాలోని ఇతర పట్టణాలలో కూడా అక్కడక్కడ వీరు విగ్రహాలను తయారు చేస్తున్నారు.గత సంవత్సరాలతో పోలిస్తే ముడిసరకు ధర పెరగడం, కూలీల ధరలు పెరగడంతో ఆశించిన స్థాయిలో లాభాలు రావడంలేదని దానికి తోడు తాము స్థానికులం కాకపోవడంతో సీజన్ వారీగా ఎక్కడ షెడ్లకు చెల్లించాల్సిన అద్దె కూడా పెరిగిందని తమకు మిగిలేది కొంచమేనని వారు వాపోతున్నారు. పిఒపి వినియోగించడం ప్రకృతి పరంగా ఇబ్బందికరమే అయినప్పటికీ స్థానికంగా నాణ్యమైన మట్టి దొరకకపోవడం నిర్వాహకుల నుంచి పిఒపి విగ్రహాలకే ఆర్డర్లు వస్తుండడంతో తప్పనిసరి అవే చేస్తున్నామని తెలిపారు.

ఇతర ప్రాంతాల నుంచి కూడా గణనాధుల రాక

జిల్లావ్యాప్తంగా సంబ్రంగా జరగనున్న వినా యక చవితి ఉత్సవాల నిర్వహణలో ప్రధాన పాత్ర యువతదే.వారు పోటీలు పడి మరి తమ విగ్రహం బాగుందని పదిమంది చేత అనిపించుకోవాలని నిరంతరం కృషి చేస్తుంటారు. ఇందులో భాగంగా తాజాగా ఈ సంవత్సరం జిల్లా నుంచి క యువత హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుండి ఆకర్షణీయమైన గణనాధుల విగ్రహాలను లక్షల రూపాయలు వెచ్చించి తీసుకోవడం గమనార్హం. అయితే వినాయక చవితి పండుగలో వాడే 21 రకాల పత్రి ప్రకృతి ప్రాధాన్యత తెలియజెప్పిందే. మనం కూడా పర్యావరణహిత మట్టి వినాయకులతో వినాయక చవితిని జరుపుకుందామని,ప్రకృతికి మేలు చేద్దామని పర్యావరణవేత్తలు పిలుపునిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు అందించేందుకు సిద్ధమవుతుండడం విశేషం.

ఏటీఎం మూతపడటంతో వినియోగదారుల అవస్థలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం ఎస్.బి.ఐ బ్రాంచి పరిధిలో ఉన్న ఏటీఎం కొన్ని నెలలుగా పని చేయక పోవడం వల్ల వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన లింగపాలెంలో ఉన్న ఒక్క ఏటీఎం పనిచేయటం లేదు. నిత్యం 30 నుంచి 50 మంది వినియోగదారులు దీన్ని వినియోగించుకుంటూ ఉంటారు.ఇది ఉపయోగంగా లేకపోవడం వల్ల వినియోదారులు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. ఏడు రోజులు ముందు కౌంటర్లో స్వైపింగ్ మిషన్ ద్వారా నగదు చెల్లింపులు జరిగేవి. ఇది కూడా పనిచేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు మరో ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏటీఎం మిషన్ పాడవడం వల్ల పనిచేయటం లేదని కొత్త ఏటీఎం మిషన్ మంజూరైందని, త్వరలో దీన్ని ఏర్పాటు చేస్తామని బ్యాంకు అధికారులు తెలిపారు. స్వైపింగ్ మిషన్ ఆన్ లైన్ విధానంలో మార్పులు జరగటం వల్ల కొద్ది రోజుల నుంచి ఇది పనిచేయటం లేదని త్వరలో దీన్ని చక్కదిద్దుతామని అధికారులు తెలిపారు. ఏటీఎం, స్వైపింగ్ మిషన్లు పని చేయకపోవడంతో నగదు లావాదేవీలు జరుపుకునే వారంతా ప్రైవేటు వ్యాపారులకు అధిక మొత్తం చెల్లించి నగదు లావాదేవిలు జరుపుకుంటున్నామని వాపోతున్నారు.

ఆపత్కాలంలో ఆపన్న హస్తం

విజయవాడకు కొండంగి గ్రామ సంక్షేమ సంఘం ఆహార పొట్లాలు

విశాలాంధ్ర - కలిదిండి: భారీ వర్షాలు, ప్రకృతి విలయంతో వరద ముంపుకు గురైన విజయవాడ వరద బాధితులకు మాన వతా ధర్మం చాటి చెప్పేందుకు కొండంగి గ్రామస్తులు ముందు కొచ్చారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కొండంగి గ్రామ ప్రజల ఆర్థిక సహకారం తో వరద బాధితుల సహాయార్థం 2500 మందికి పులిహోర పొట్లాలు, బిస్కెట్ ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్లు, మంచినీరు బాటిల్స్‌ను రెండు వాహనాల ద్వారా తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎల్. వి ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ దయనీయమైన విపత్కర పరిస్థితుల్లో ఉన్నవారికి కొంతమంది కైనా ఆకలిదప్పికలు తీర్చేం దుకు కొండంగి గ్రామ ప్రజలు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. నిస్వా ర్థంగా వరద బాధితులకు సేవలు అందించ డం కొండంగి గ్రామ సంక్షేమ సంఘంకు అభినంద నలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటి ఇబ్రహీం, ఆర్ఐ విజయలక్ష్మి,, వీఆర్వోలు కొండంగి గ్రామ సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మధ్యన గుంత

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం ప్రధాన రహదారి మధ్యన గుంట పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏలూరు-చింతల పూడి మార్గంలో లింగపాలెం ప్రధాన సెంటర్లో రహదారి మధ్యన గుంత పడింది. వంతెన పై ఉన్న ఈ గుంత వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ ప్రదేశంలో తరచూ గుంత పడుతూనే ఉన్నా పటిష్ట చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు నెలకొన్నాయి. వర్షాలు ఉధృతంగా పడుతున్న పరిస్థితుల్లో ఈ గుంతను పూడిపించకపోతే మరింత పెద్దదయ్యి రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మద్యం దుకాణాలకు స్వస్తి చెప్పాలన్న ఆలోచన మానుకుని దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఏపి. స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భీమవరంలో శాంతి యుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తాము ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకం కాదని గత ఐదేళ్లుగా ఈ ఉద్యోగాల మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ రూపొందిస్తున్న నూతన మద్యం పాలసీ తో తమ ఉద్యోగాలు పోతాయని తద్వారా 15 వేల మంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.తాము రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కరోనా క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించామని, ప్రభుత్వం మద్యం విధానాలపై ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర శ్రేయస్సు కోరే పౌరులుగా మేమందరం సహకరిస్తామని అదే సమయంలో రోడ్డున పడుతున్న మా బ్రతుకులకు కూడా న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ఈ నెల 7 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దివాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రకాశ్ రెడ్డి, యూనియన్ సభ్యులు జీవరత్నం, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో పాల్గొనాలి

విశాలాంధ్ర -భీమవరం: మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు వరద సహాయ చర్యల్లో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం శ్రేయాన్ గ్రాండ్ ఇన్ హోటల్ డైరెక్టర్ యర్రా రాధాకృష్ణ

ఆధ్వర్యంలో విజయవాడ బాధితులకు 10 వేల పులిహోర ప్యాకెట్లు అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో ఏర్పడిన అకాల వరదల కారణంగా అల్లాడుతున్న బాధితులను ఆదుకునేం దుకు సాయంగా భీమవరం నుంచి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నుంచి 10 వేల పులిహోర పొట్లాలు పంపించే వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మలిశెట్టి చినబాబు, సత్తిబాబు, పెన్మెత్స రమేష్ రాజు, రాపర్తి మల్లి, నల్ల సత్యనారాయణ, చిన్నా, టీడీపీ రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, మంగదొడ్డి మహేంద్ర, చల్లా రాము, కొప్పినిడి బాబి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్లను వినియోగించి ఏటిగట్ల పరిశీలన

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : జిల్లాలో అధిక వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువుల వాస్తవిక పరిస్థితు లను తెలుసు కునేందుకు డ్రోన్లను వినియోగించి జిల్లా ఎస్.పి. అద్నాన్

నయీంఅస్మి పరిశీలన చేశారు. అనంతరం ఎస్.పి. వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ ఏటిగట్లు, చెరువుగట్లను, పరిశీలన చేసి ఎక్కడైతే డామేజ్లు ఉన్నాయో తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకునే విధంగా, రెవెన్యూ డ్రైనేజ్ ఇంజనీర్లకు తెలియపరిచే విధంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: జంగారెడ్డి గూడెం మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ), పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై జిల్లా అధ్య క్షులు కూనపాముల విగ్నేష్ ఆధ్వ ర్యంలో మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్కు

వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు కూన పాముల విగ్నేష్ మాట్లాడుతూ తమ సమస్యలను ఎమ్మెల్యేకి వినతిపత్రం ద్వారా తెలియ జేశామని,ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ముఖ్యంగా జంగారెడ్డిగూడెం గ్రేడ్-2 మున్సి పాలిటీ అయినందున జనాభాకు తగిన పారిశు ద్ధ్య, పంప్ ఆపరేటర్స్ పోస్టులు భర్తీ చేయాలని, రిటైర్డ్, చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆప్కాస్ లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు పిహెచ్, నాన్ పిహెచ్ కార్మికులు టెక్నికల్ కోర్సులు పూర్తి చేసిన వారిని స్కిల్డ్ వర్కర్స్గా గుర్తించి వారికి స్కిల్డ్ వర్కర్స్ వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఈపీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని, నాలుగు అకౌంట్స్ మెర్జ్ చేయాలని, చనిపోయిన రిటైర్డ్ అయిన కార్మికులకు ఈపీఎఫ్ క్లియర్ చేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు మౌళిక సదు పాయాలు కల్పించాలని,రైన్ కోట్స్ మాస్కులు, సబ్బులు,బూట్లు ఇవ్వాలని ఇంజనీరింగ్ కార్మికులకు గ్లౌజులు టూల్ కిట్స్, వాల్ బిట్స్,టార్చ్ లైట్స్, యూనిఫామ్, రైన్ కోట్స్ బూట్లు ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులు చెత్త తరలించే వాహనాలకు మరమ్మతులు చేయించాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కంతేటి వెంకట్రావు, కార్యదర్శి ఎన్ సుబ్బారావు, పారిశుద్ధ్య విభాగం కార్యదర్శి బొక్క శ్రీనివాస్, ఇంగుర్తి నాగరాజు, ఎర్లపల్లి ప్రసాద్, ఎర్లపల్లి రాజేంద్ర, కొత్తూరు శ్రీను, దోసూరి చంద్రయ్య, అయినాల ముత్యాలరావు దోసూరి నాగరాజు,వి ప్రసాద్, కొత్తూరి లక్ష్మణ్ రావు, ఎం అప్పలస్వామి, ఎన్ నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు ఎస్ క్రో పద్ధతిలో వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర- ఏలూరు: రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్కు ఎస్ క్రో పద్ధతి ద్వారా వేతనాలు చెల్లించా లని కోరుతూ ఏపి మీటర్ రీడర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా

ఎస్.పి.కి వినతి పత్రం సమర్పించారు. 2024 మార్చ్ 7న విద్యుత్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మీటర్ రీడర్స్ కు డిస్కాం పరిధిలో ఉన్న వారందరికీ ఎస్ క్రో ఖాతా ప్రారంభిం చమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్లు ఖాతాలు ప్రారంభించలేదని ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓ. శ్రీనివాసరావు,కే. నాగేశ్వర రావు, కే.నాగమల్లేశ్వరరావు ఆరోపించారు. ఏపి.డి.సి.ఎల్ పరిధిలో ఉన్న ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి, విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం జిల్లాలలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ కు ఎస్ క్రో ఖాతా ప్రారంభించక పోతే సెప్టెంబర్ నెలలో మీటర్ రీడింగ్ లు చేయలేమని వారు విద్యుత్ ఎస్.పి.కి తెలియజేశారు. తక్షణమే విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఎస్ క్రో ఖాతాలో ప్రారంభించేలా కాంట్రాక్ట్స్ కు స్పష్టమైన ఆదేశాలు విద్యుత్ శాఖ అధికారులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

8 వేల ఆహార పొట్లాల పంపిణీ

విశాలాంధ్ర-కాళ్ళ: ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునివ్వగా మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు గాదిరాజు సుబ్బరాజు (తౌడు కొట్టు సుబ్బరాజు) ముందుకు వచ్చి విజయవాడ వరద బాధితుల సహాయార్థం 8 వేల ఆహార పొట్లాలు రెవెన్యూ సిబ్బందితో పంపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, కాళ్ళ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SARIPELLA NAGAMANI (NEW NAME) W/O SARIPELLA VENKATA SOMARAJU previously called BHAGYA VENKATA NAGA LAKSHMI SARI PELLA (OLD NAME) resident of H.No 3-23 Rajula veedhi near Ramalayam Mandalaparru Village, Nidamarru Mandal, Eluru dt, AP.534195, Do hereby declare that I have changed my name from BHAGYA VENKATA NAGA LAKSHMI SARIPELLA (OLD NAME AS PER ADHAR) TO SARIPELLA NAGAMANI (NEW NAME) for future all purposes. cell:9515111777

ఒరిజినల్ లింకు దస్తావేజులు పోయినవి

భీమాల పెద్దిరాజు S/o. భాస్కరరావు డోర్నెం.3-24, రంగాసెంటర్, గుల్లపాడు గ్రామం, లోసరిగుట్లపాడు, భీమవరం మండలం. ప్రస్తుత నివాసం భీమాల పెద్దిరాజు. S/o. భాస్కరరావు డోర్నెం.245/1. అనంతలక్ష్మి నిలయం, టెలిఫోన్కాలనీ,డి.ఎన్.ఆర్ వెనుక,భీమవరం -2. పశ్చిమగోదావరి జిల్లా.. అను నాకు చెందిన ది.03.2.1992 సంగంలో భీమవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టర్లు కాబడిన లింకు దస్తావేజు నెం.795/1992 మరియు ది.03.7.2013 సంగంలో రిజిస్టర్లు కాబడిన 3747/2013 గల ఒరిజినల్ లింకు దస్తావేజులు ది. 23.08.2024న సా. 7 గం.లకు జిరాక్స్ నిమిత్తం పాలిథిన్ కవరులో పెట్టుకుని మా నివాసం నుండి మోటారు సైకిల్పై వెళ్తుండగా భీమవరంలో పాత బస్టాండ్ సెంటర్ సమీపంలో కవరు పడిపోయినది. దొరికినవారు పై అడ్రస్లో కు అందచేయగలరు.

భీమాల పెద్దిరాజు S/o. భాస్కరరావు

సెల్: 83280 01778

మంత్రి పార్థసారథి ఆదేశాలతో గంటల వ్యవధిలో రహదారి పునరుద్ధరణ

విశాలాంధ్ర -నూజివీడు : రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాలతో పాడైన రహదారిని గంటల వ్యవధిలోనే అధికారులు పునరుద్ధ రించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు

నూజివీడు నియోజకవర్గంలో వాగులు పొంగడంతో పలు రోడ్లు పాడ య్యాయి. భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలలో ఆది వారం సాయంత్రం ప్రజలను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన మంత్రికి పూర్తిగా పాడైన నూజివీడు నుండి గంపల గూడెం రహదారికి మరమ్మతులు చేయించా లని గ్రామస్థులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అధికారులను ఆదేశించడమే కాక సదరు రోడ్డు మరమ్మతు పనులు ఎంతవరకు చేపట్టారని అధికారులను అడిగి ఆరా తీశారు. దాంతో అధికారులు యుద్ధప్రాతిపదికన రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. గంటల వ్యవధిలోనే పూర్తి చేసి, మంగళవారం ఉదయం నాటికి రోడ్డు మరమ్మత్తులు పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోనికి తీసుకు వచ్చారు. తమ సమస్యపై వెంటనే స్పందించి రహదారి మర మ్మతు పనులు పూర్తిచేసేం దుకు తీసుకున్న చర్యలకు హర్షాన్ని వ్యక్తంచేస్తూ, మంత్రి పార్థసారథికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈవ్ టీజింగ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు : ఎస్పీ హెచ్చరిక

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : కళాశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థిను లను ఈవ్ టీజింగ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని

ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ హెచ్చరించారు. మంగళవారం ఏలూరులోని ఫైర్ స్టేషన్ సెంటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జ్, రైల్వే స్టేషన్, కలెక్టరేట్, ఇండోర్ స్టేడియం పరిసర ప్రాంతాలను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియం రోడ్డులో పార్కింగ్ చేసి ఉన్న కళాశాల బస్సులను చూసి వాటి వివరాలు అడిగి తెలుసు కున్నారు. కళాశాలలు విడిచిన అనంతరం బస్సులు ఎక్కేందుకు వస్తున్న విద్యార్థులను చూసి వారితో మాట్లాడారు. కళాశాల విడిచే సమయంలో విద్యార్థులు ఏమైనా ఇబ్బందులకు గురవుతున్నారా.? తదితర విషయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి కిషోర్ మాట్లాడుతూ కాలేజీలు విడిచి పెట్టే సమయాలలో బస్సులలో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేమంగా విద్యార్థులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత బస్సులు నిర్వహించే యాజమాన్యాలపై ఉంటుందన్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు తలెత్తిన, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే వెంటనే 112 నెంబర్ క ఫోన్ చేస్తే తక్షణం పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడు డివిజన్ నుంచి ఎన్టీఆర్ జిల్లాకు ఆహార ప్యాకెట్లు

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: ఎన్టీఆర్ జిల్లాలోని వరద బాధితులకు ఆహారం సరఫరా చేసే విష యమై ఏలూరు జిల్లా నుండి సోమవారం 1

లక్ష25 లక్షల ఆహార ప్యాకెట్లను పంపగా అందులో రెవిన్యూ డివిజనల్ అధికారిణి వై.భవాని శంకరి ఆధ్వర్యంలో నూజివీడు డివిజన్ నుండి 32వేల ప్యాకెట్లను పంపారు. మంగళవారం కూడా 15వేల ఆహార ప్యాకెట్లు పంపడం జరుగుతుంది.వాటిని విజయవాడ తీసుకువెళ్ళే సంబంధిత వాహనాన్ని ఆర్డీవో వై.భవానీ శంకరి జెండా ఊపి ప్రారంభించారు.

5న తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కామవరపుకోట: పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర ప్రజా సమస్యలపై ఈనెల 5వ తేదీ గురువారం

తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలంతా పాల్గొని ధర్నా జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు.మంగళవారం కామవరపుకోటలో నిత్యావసర వస్తువులను తగ్గించాలని సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ, ఏఐటియుసి, శ్రేణులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి చౌత్రా సెంటర్లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీవీఎస్ రాజు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికార పగ్గాలు చేపట్టిన నాటినుండి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపిందని విమర్శించారు. ప్రభుత్వాలు పునరాలోచించి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జి. సత్యనారాయణ,టి.రాములమ్మ, అడపా సత్యనారాయణ,మురావర్కర్ సీనియర్ నాయకులు పి.సత్యనారాయణ, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో: రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు

తాడిగడప జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి.నరసాపురం సచివాలయం 1 వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా నిత్యావసర సరకులు, ధరలు తగ్గించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచి అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగటం వలన పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు తగ్గించని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులి సత్యనారాయణ,బొడ్డపాటి భవాని, జజ్జవరపు మల్లిక, కోమటి భాగ్యశ్రీ, ఈడ వెంకంట రమణ, ముప్పా బజారి, పాదిల రూబేను, జుజ్జవరపు మరియమ్మ, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే గుణపాఠం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ప్రజల చేతుల్లో చెప్పు దెబ్బలు తింటారని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. తనపై చేసిన

అనుచిత వ్యాఖ్యలకు ఆయన తీవ్రంగా స్పందించారు. ఐదేళ్ల పాలనలో రోడ్లపై గోతులు కూడా పూడ్చలేని మీరు నన్ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ప్రవాస ఆంధ్రులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అతిథిగా సింగపూర్ వెళ్లానని, పేకాట ఆడుతున్నానంటూ తనను విమర్శించడం మీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించాలన్నారు.

వరద బాధితులకు దాతలు సహకరించండి

కృష్ణాజిల్లా వరద ప్రభావంతో అతలాకుతలమైన నేపథ్యంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించేందుకు తాడేపల్లిగూడెంలోని దాతలు అందరూ ముందుకు రావాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కష్టాల్లో ఉన్న ప్రజలకు సహాయం చేయడంలో తాడేపల్లిగూడెం దాతలు ఎప్పుడూ ముందుంటారని ఆయన అన్నారు. ఇప్పటికే దాదాపు 40 వేల ప్యాకెట్ల వరకు ఆహారాన్ని విజయవాడకు పంపించామని తెలిపారు. సమావేశంలో యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పెంటపాడు అధ్యక్షుడు పుల్లా బాబి, సీనియర్ కౌన్సిలర్ పాలూరు వెంకటేశ్వరరావు, తోట రాజా, నీలపాల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో పాలకులు విఫలం

విశాలాంధ్ర-తణుకు: ధరలు నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అన్నారు. స్థానిక నరేంద్ర కూడలిలో సిపిఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వంద రోజుల్లో ధరలు తగ్గిస్తానని చెప్పి పది సంవత్సరాలు అయినప్పటికీ ధరల నియంత్రణలో బిజెపి విఫలమైందని విమర్శించారు. బిజెపి అధికారం చేపట్టిన నాటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలకు అంతే లేదని నాగరాజు విమర్శించారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఇతర అన్ని వర్గాల ప్రజలకు తీరని భారంగా మారిందని అన్నారు. 2014లో గ్యాస్ సిలిండర్ ధర రూ.450 ఉంటే నేడు 1200 రూపాయలకు పెరిగిందని గుర్తు చేశారు. దేశ సంపద ను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం ద్వారా మోదీ దళారీగా మారారని విమర్శించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి సత్యనారాయణ,పేచర్ల రాంబాబు, నామన వెంకటేశ్వరరావు, బొద్దాని మురళీకృష్ణ, పుట్ట అమ్మి రాజు, ఎ.వెంకటేశ్వరరావు, బొద్దాని కృష్ణ కిషోర్, నుడగల అప్పారావు, సబ్బు నాగేశ్వరరావు, కొంగరాపుకృష్ణ, గుబ్బల వెంకట్రావు, కర్రీ దుర్గారావు, కట్ల కోటేశ్వరరావు, గొర్ల నాగరాజు, పైడి రామారావు, బాలం మీరా బాబు, నూనె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

జంగారెడ్డిగూడెంలో: సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామ సచివాలయం వద్ద అధిక ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ పంగిడిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్నా

నిర్వహించి సిబ్బందికి సమస్యల వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు గొలిమే బాలయేసు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ తగ్గించాలని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని, తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని , అర్హులైన నిరుపేదల అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని, మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు,ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పంగిడిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి దాసరి నాగభూషణం, ఘటోత్కచుడు ,భూదే ఆశీర్వాదం, కుంచె పాప,నెట్లా రామారావు, తోట శిరీష ,మాంద్రు సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపురంలో : నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు తగ్గించాలని, అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ నరసాపురం పట్టణ సమితి డిమాండ్ చేసింది. పెంచిన ధరలు తగ్గించాలని కోరుతూ జాతీయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. ఇటీవల వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను ఆదుకోవడానికి కేంద్రం తక్షణం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని కోరారు.

నర్సాపురం గోదావరి గట్టు పటిష్టం చేయాలన్నారు. అనంతరం తహసిల్దార్ సాయి కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నెక్కంటి క్రాంతి కుమార్,ఆరేటి మృత్యుంజయ రావు,దొంగ పూర్ణ చంద్ర రావు,నాగళ్ల భాస్కర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో : దేశంలో ధరల నియంత్రణపై చేపట్టిన సీపీఐ చేపట్టిన దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం కుక్కునూరు మండలంలో సీపీఐ కుక్కునూరు సమితి ఆధ్వర్యంలో పలు చోట్ల ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. అమరవరం, ఉప్పేరు, మాధవరం, వింజరం సచివాలయాల ఎదుట ఆందోళన చేశారు. భగ్గుమంటున్న నిత్యావసర ధరలు,పెట్రోల్ ధరలు తగ్గించాలని కోరుతూ సచివాలయ సిబ్బందికి

సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటా చారి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కంది, ఇతర పప్పులు,నూనె ధరలు అమాంతం పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు.ధరలు తగ్గించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కురాకుల. బాబూరావు,మండల కౌన్సిల్ సభ్యులు వర్మా నరసింహారావు, సోడే రమేష్, కమల్, సంతోష్, సుమంత్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో : పెరిగిన ధరలను తగ్గించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను నియంత్రించాలని కోరుతూ సిపిఐ జాతీయ సమితి దేశ వ్యాప్త పిలుపు లో భాగంగా మంగళవారం తాడేపల్లిగూడెం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2014లో నరేంద్ర మోడీ తాను అధికారంలోకి వస్తే 100 రోజుల్లో నిత్యాసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, విదేశాల్లో ఉన్న నల్ల ధనాన్ని రప్పిస్తానని, అందరికీ ఉపాధి కల్పిస్తానని చెప్పి ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చిన తరువాత ప్రజలను మోసం చేశారని విమర్శించారు. హామీలను పక్కన పెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని, వరద బాధితులకు పూర్తి స్థాయి న్యాయం చేయాలని, అర్హులందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని, 14 రకాల నిత్యావసర వస్తువులు

అందించాలని ఎన్నికల్లో యిచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సభ్యులు వద్దాది మేరీ, అల్లం నరేంద్ర, నిమ్మకాయల కుమార్, రావూరి బాబీ, జానాజు, భోగిళ్ళ రాంబాబు, బాలాజీ,మహేష్, .కే.భువన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని దిప్పకాయలపాడు,మంగపతి దేవి పేట గ్రామాల సచివాలయ కార్యాలయాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జమ్మి శ్రీనివాసరావు వినతి పత్రాలను

సచివాలయాల కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకులు కిరాణా, కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమాలలో గుదే శ్రీను,ఇళ్ల నరసయ్య,తేలే వెంకటేశ్వర రావు,సంసని మంగా, చెక్కిరెడ్డి సోమరాజు, బాజీ, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ BAJAJ FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : పూనె-అహ్మద్‌నగర్ రోడ్, విమన్ నగర్, పూనె-411014, మహారాష్ట్ర

బ్రాంచ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్. 2వ అంతస్తు, కొండూరి స్క్వేర్, డి.నం. 36 7 14, కొండూరి స్ట్రీట్ ఇన్నీస్‌పేట్, రాజమండ్రి-533 102.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002. యొక్క సెక్షన్ 13(4) కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002. (అనుబంధం-4) యొక్క నిబంధన 8-(1)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **రిజిస్టర్ పోస్టు** ("నోటీసు") ద్వారా డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన8-(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) కింద రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి, దిగువ వివరించిన ఆస్తిని కింద దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని 13(8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను గమనించవలసిందిగా కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా చెల్లింపు/పరివర్తన తేదీ వరకు ఒప్పంద రేట్లతో భవిష్యత్తు వడ్డీ, వెచ్చించిన వ్యయాలు, చార్జీలు మొదలైన వాటితో పాటుగా ఈ కింద పేర్కొన్న మొత్తం కొరకు బిఎఫ్ఎల్ చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

లోన్ ఎక్కౌంట్ సం./రుణగ్రహీత (లు)/సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు) పేరు& చిరునామాలు	హామీగా పెట్టిన స్థిర ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బాకీ , స్వాధీనత తేదీ
బ్రాంచ్: రాజమండ్రి ఎల్ఏఎన్: పి467పిబిడి5117502 1. రవి కిషోర్ రెడ్డి సి/ఓ. అబ్బులు రెడ్డి అర్/ఓ. 1-66, వేములూరు గ్రామం, కొవ్వూరు మండలం, వేములూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534250. సంప్రదించు నం.: 9676921687 ఇ-మెయిల్ ఐడి: VICKY2280AMC@GMAIL.COM మరియు ఆర్.ఎస్.నం. 75/2ఎ డి.నం. 1-68, అసెస్‌మెంట్ నం.63, వేములూరు గ్రామం, వేములూరు గ్రామ పంచాయతీ ఏరియాచ,, కొవ్వూరు మండలం, కొవ్వూరు ఎస్ఆర్ఓ, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534250. వద్ద కూడా. 2. ప్రతిభ బండి సి/ఓ.భర్త అర్. రవి కిషోర్ అర్/ఓ. 1-66, కొత్తపేట, వేములూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్- 534250. సంప్రదించు నం.: 9676921687 ఇ-మెయిల్ ఐడి: VICKY2280AMC@GMAIL.COM	ఉమ్మడి ప్రదేశాల్లో తగిన వాటాతో పాటు ఆంధ్రప్రదేశ్-534350, పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు ఎస్ఆర్ఓ, కొవ్వూరు మండలంచ,, వేములూరు గ్రామ పంచాయతీ ఏరియా, వేములూరు గ్రామం, అసెస్‌మెంట్ నం.63, డి.నం.1-68, ఆర్.ఎస్.నం.75/2ఎ యొక్క ఆస్తి మొత్తంగా. (ఏరియా కొలత - 411 చదరపు గజాలు) హద్దులు: తూర్పు: కూచిపూడి సూర్యారావుకు చెందిన స్థలం మరియు ఇల్లు, పడమర: ముళ్లపూడి రంగారావుకు చెందిన కాంపౌండ్ గోడ, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముళ్లపూడి రంగారావుకు చెందిన స్థలం	06.06.2024 & రూ. 3970580/- (ముప్పై తొమ్మిది లక్షల డెబ్బైవేల ఐదువందల ఎనభై రూపాయలు మాత్రమే) 29.08.2024 (లాంఛన ప్రాయ స్వాధీనత)

తేదీ : 04/09/2024, ప్రదేశం :ఆంధ్రప్రదేశ్ — అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

కానూరు పెండ్యాల ఇసుక స్టాక్ పాయింట్ వద్ద లారీలను అడ్డుకున్న రైతులు.....

విశాలాంధ్ర - పెరవలి : కానూరు పెండ్యాల ఇసుక స్టాక్ పాయింట్ వద్ద రోడ్డు సుమారు ఒక కిలోమీటర్ దూరం అధ్వాన్నంగా మారింది.ఆప్రాంతంలోని రైతులు పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందికరంగా మారిందని ఆకారణంగా మంగళవారం రైతులు ఇసుక సరఫరా చేసే లారీలను అడ్డుకున్నారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఈరోడ్డుపై వెళ్ళడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వర్షం కురిసినప్పుడు ద్విచక్ర వాహనాలపై ఎరువులను తీసుకు వెళ్లేసమయంలో ప్రమాదాల బారిన పడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు.ఆరోడ్డుపై రాకపోకలు సాగించడానికి వీలుగా గోతులను పూడ్చి రైతులకు ఇబ్బంది లేకుండాచూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు గారపాటి సరేంద్ర గారపాటి శ్రీను వాకలపూడి వెంకటేశ్వరరావు, బొప్పన వెంకటేశ్వరరావు, పెనుగుర్తి నాగరాజు, మోత్కూరు యేసు, సాంబయ్య, సత్యనారాయణ, వేల్పూరి శీను పాల్గొన్నారు.

వరద బాధితులకు జగ్గంపేట నుంచి ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : వరద బాధితులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 40 వేల బిర్యాని ప్యాకెట్లు తయారు చేసి అందజేస్తున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగా కృష్ణా, గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. బాధితులకు సహాయాన్ని అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునివ్వడంతో ఫౌండేషన్ ద్వారా సహాయాన్ని అందించేందుకు నెహ్రూ శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల పరిధిలో పలు చోట్ల 40 ఆహార ప్యాకెట్లను తయారు చేయించారు. ఆ వాహనాలను విజయవాడ పంపించేందుకు టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకుని వరద బాధితులకు సహాయక కార్యక్రమాలు చేసే ఆలోచన చేస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సర్పంచ్ చిట్టిబాబు, టీడీపీ నాయకులు ఎస్వి ఎస్ అప్పలరాజు, భద్రం, కొత్త కొండ బాబు, తదితర శ్రేణులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు అనుమతులు తీసుకోవాలి

విశాలాంధ్ర - చాగల్లు : తూర్పుగోదావరి జిల్లా చాగల్లు పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి వేడుకలు, మండపాల ఏర్పాటు గురించి మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న వినాయక చవితి కమిటీ సభ్యులతో మంగళవారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మండల ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలో అయినా సరే వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలనుకుంటే పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ వేడుకలలో రికార్డింగ్ డాన్సులు, డీజే లు, అసాంఘిక కార్యకలాపాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టడం ఇలాంటివి ఏమైనా జరిగితే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే అని వివరించారు. అనంతరం అందరికీ ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం కొవ్వూరు డీఎస్పి పర్యవేక్షణలో మండల ఎస్ ఐ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చవితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి :ఎస్ఐ

విశాలాంధ్ర-పెద్దాపురం :విద్యార్థి దశ నుంచే ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పెద్దాపురం ఎస్ఐ మౌనిక అన్నారు.మండలంలోని చదకొండపల్లి గ్రామ హైస్కూల్లో మంగళవారం పాఠశాల విద్యార్థులకు ఆత్మరక్షణ కర్తవ్యం అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొత్త చక్రరావు అధ్యక్షతన జరిగిన అవగాహనా సదస్సులో ఎస్ఐ మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులు సెప్టెంబరు 5 వ తేదీన చేపట్టనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సెప్టెంబరు నెలకు చెందిన జాబ్ క్యాలెండర్ ను కలెక్టరు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువత కోసం వివిధ కంపెనీలలో 610 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఏ పీ నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళ ను ఈ నెల 5వ తేదీన చేూజ సెంటర్, బొమ్మూరు నందు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. జాబ్ మేళకు హాజరయ్యే యువతీ యువకులు ఆన్లైన్ లో తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి అని జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం కొండలరావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు (శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ, కె ఎల్ (గ్రూప్ కంపెనీలు) హాజరుకానున్నాయని తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి డిగ్రీ, ఫార్మసీ, యం ఫార్మసీ, డిగ్రీ,ఇంటర్, పదవ తరగతి, పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు. ఆ రోజున నిర్వహించే మినీ జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి , తూ తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://forms.gle/vAhpUpciMBvhsji59 నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు " మినీ జాబ్ మేళా" కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సులతో,ఈనెల 5వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు NAC బొమ్మూరు వద్దకు రావాలన్నారు. మరిన్ని వివరాలకు "7396740041" నెంబరును సంప్రదిం చాలని సూచించారు.

చవితి పందిళ్లకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-ఆలమూరు : మండలంలోని 18 గ్రామాల్లో త్వరలో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ ఎం.అశోక్ సూచించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చవితి ఉత్సవాలు వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలగకూడదని చెప్పారు. వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు https://ganeshutsav.netÂ" గాని ఫోన్ నెంబర్ 7995095800వాట్సాప్ నంబర్ ను అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్ కు వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసులు విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్టు తెలిపారు. పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మందిరం ఆవరణలో అతికించాలన్నారు.

డా.చప్పిడికి గ్రోత్ అచీవ్‌మెంట్ అవార్డు

విశాలాంధ్ర - కాకినాడ : తమిళనాడులోని ఊటీలో జరిగిన అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ మీటింగ్, ఇంటర్నేషనల్ బోర్డు సమావేశాల్లో అంతర్జాతీయ అధ్యక్షులు అలై బాలచంద్రన్ చేతుల మీదుగా గ్రోత్ అచీవ్మెంట్ అవార్డును డాక్టర్ చప్పిడివెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలాగే అలై వనం శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ గవర్నర్ 106 సంయుక్తంగా ఈ అవార్డును అందుకున్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్అనే జీవితకాల సభ్యుల క్లబ్ ఒకటి అలాగే నాలుగు క్లబ్బులు స్థాపించినందుకు ఈ అవార్డును చప్పిడి వనము అందుకున్నారు. ప్రతి ఒక్కరూ సేవ భవంతో ముందుకెళుతూ మరిన్ని క్లబ్బులు స్థాపించి మరింత ప్రజా ఉపయోగకరమైన పనులు చేసేలా అలయన్స్ను అభివృద్ధి చేస్తానని అలయన్స్ గవర్నర్ శ్రీనివాసరావు అన్నారు.మధ్యాహ్నం భోజనం అంతర్జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాలలో కూడా అలయన్స్ సేవలు విస్తరించేలా కృషి చేయాలని కోరారు. వీరిని ఇంటర్నేషనల్ కమిటీ సభ్యులు సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ సభ్యులు అభినందించారు కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలయ్ మాటూరు శిరీష, ఇంటర్నేషనల్ అడ్వైజర్ అలై కందుల బుచ్చిరాం అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు అలై తిరుపతి రాజు అలై వి ఎం రావు తదితరులు పాల్గొన్నారు

వరదబాధితులకు సహాయ సహకారాలు అందించాలి

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం మండలం నుండి స్త్రీ శక్తి మండల సమాఖ్య నుండి విజయవాడ వరద బాధితులకు 1000 ఆహార పొట్లాలను పంపిణీ చేయడానికి ఆటో ద్వారా పంపించినట్టు ఏపిఎం మహాలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లా డుతూ వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు తమ వంతు సహాయ అందించాలని సంకల్పంతో మండల సమాఖ్య ద్వారా ఆహార పొట్లాలను పంపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే నానాజీ సమీక్ష

విశాలాంధ్ర- కాకినాడ రూరల్ : అకాల వర్షాల కారణంగా వ్యవసాయ శాఖ, డ్రైనేజీ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే పంతం నానాజీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా జరిగిన పంట నష్టంపైన, డ్రైనేజీ వ్యవస్థపై సమస్యలను అడిగి తెలుసుకుని తదుపరి చర్యలపై ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గ స్థాయిలో ఎక్కడ కూడా రైతులకు ఎటువంటి సమస్యలు ఏర్పడిన ఆయా సంబంధిత శాఖల ద్వారా తన దృష్టికి తీసుకు రావాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో భాగం గా నిర్వహిస్తున్న 'పొలం పిలుస్తుంది' అనే కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రతిపాదన చేసిన వ్యవసాయ శాఖ వారికి ఎమ్మెల్యే నానాజీ కృతజ్ఞతలు తెలిపారు.

దివాన్ చెరువులో వైద్య శిబిరం

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని దివాన్ చెరువు గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో భాగంగా గ్రామంలో ప్రజలు శిబిరానికి చేరుకొని వైద్య పరీక్షలకి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టరు బెనడిక్ట్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రశాంతి, డిఎంఅండ్ హెచ్వో వెంకటేష్ ఆదేశాలు మేరకు వైద్య శిబిరం నిర్వహించామన్నారు.తమ పిహెచ్‌సి పరిధిలో ఈ నెల 29 నుండి ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, సీజనల్, వ్యాధులు, వైరల్ జ్వరాలతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దివాన్ చెరువు గ్రామంలో మొత్తం 48 మంది వైద్య పరీక్షలు హాజరు కాగా వారిలో నలుగురు జ్వరాలు ఉన్నట్లు గురించమన్నారు.దీంతో వారికి మలేరియా, డెంగికి చెందిన టెస్టులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు వంక మల్లిఖార్జున స్వామి, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీను పాల్గొన్నారు.

ఎక్కువ కుటుంబాలకు పని దినాలు కల్పించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గృహాలను అక్టోబర్ నెల ఆఖరుకు పూర్తి చేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో మండల స్థాయి అధికారులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ కుటుంబాలకు పనిదినాలు కల్పించి, పనుల్లో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మండలం స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియం వద, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, డీపీఓ కె భారతి సౌజన్య, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, సీపీవో పి త్రినాథ్, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఎస్ఈ వెంకటరాజు, ఏపీడి వసంత మధవి, పంచాయతీరాజ్ ఎస్ఈ మల్లిఖార్జున ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో సహాయ చర్యలకు తరలి వెళ్లిన మున్సిపల్ సిబ్బంది

విశాలాంధ్ర - కొవ్వూరు : కృష్ణా నది తీరంలో ముంపు గురైన ప్రాంతాల్లో సహాయ చర్యలులో పాల్గొనేందుకు మేము సైతం అన్నట్లుగా కొవ్వూరు మున్సిపల్ సిబ్బంది తరలి వెళ్లారు. కొవ్వూరు మున్సిపాలిటి నుంచి 30 మంది సిబ్బంది పరిశుధ్య సామాగ్రితో పాటుగా పారిశుద్ధ నిర్వహణకు ఒక ట్రాక్టర్ మరియు ఒక వాటర్ ట్యాంకర్ తీసుకుని వెళ్లారు. వీరంతా మున్సిపల్ ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ పర్యవేక్షణలో అక్కడ సహాయ చర్యల్లో పాల్గొంటారు. శానిటరీ ఇన్స్పెక్టర్‌తో పాటు 4 గురు మెస్త్రీలు, 4 గురు సెక్రటరీలు కూడా వెళ్లారు. ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు కిషోర్, సుమంత్ అలాగే టౌన్ ప్లానింగ్ సెక్షన్ నుంచి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ అక్కడ సహాయ చర్యల్లో పాల్గొంటారు.

వరద బాధితులకు ఆహార ప్యాకెట్ల సరఫరా

విశాలాంధ్ర - దేవరపల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన విజయవాడ పరిసర ప్రాంతాలు వరదకు ముప్పు కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలను ఆదుకోవ టానికి దేవరపల్లి తహశీల్దార్ కార్యాలయం నుండి 2500 ఆహార ప్యాకెట్లను ప్రత్యేక వాహనం ద్వారా తరలించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజ్యలక్ష్మి జండా ఊపి వాహనాన్ని విజయవాడ పంపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ ఆర్ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు అనిత, శేషు, రవి, వివిధ గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు

అనపర్తి : వరద బాధితులకు సహాయార్థం బిక్కవోలు మండలం నుండి 15 వందల ఆహార ప్యాకెట్లు విజయవాడకు పంపించినట్టు తహశీల్దార్ డబ్ల్యు ఎల్ రమణి తెలిపారు. మంగళవారం బిక్కవోలు నుండి ఆహార ప్యాకెట్లు పంపుతున్న వాహనానికి తహశీల్దార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు మండల కేంద్రం బిక్కవోలు కెపిఆర్ క్రాప్ సైన్సెస్ ఇండస్ట్రీ సౌజన్యంతో 15 వందల ఫుడ్ పాకెట్స్ తయారుచేసి విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లోని వరద బాధితులకు పంపించామని తెలిపారు.

ఉండ్రాజవరం: భారీ వరదలతో అల్లా డుతున్న విజయవాడ పరిసర ప్రజలకు శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వేలివెన్ను, శశి విద్యాసంస్థల ప్రాంగణం నుండి విజయవాడ వరద బాధితులకు అందించే ఆహార పదార్థాలతో కూడిన వాహనాలను ప్రారం భించారు. మీడియాతో మాట్లాడారు భారీ వరదలతో, నీటిలో చిక్కుకుని, అన్న పానీ యాలు అందక అవస్థలు పడుతున్న విజయవాడ వరద బాధితులకు అందించే దుకు వేలివెన్ను శశి విద్యాసంస్థల నుండి ఆహార పదార్థాల వాహనాలను పంపు తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే శేషారావు, విద్యాసంస్థల వైస్ చైర్మన్ సుప్రియ, బూరుగుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొవ్వూరు : విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం కొవ్వూరు నియోజకవర్గం లో రెవెన్యూ, రైస్ మిల్ అసోసియేషన్, త్రివేణి గ్లాస్ ఇండస్ట్రీస్ , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొల్లెన శివ నాగేంద్ర సహకారంతో 96 వేల ఆహార పొట్లాలు, 20వేల వాటర్ బాటిల్స్, పదివేల వాటర్ ప్యాకెట్లు విజ యవాడలోని వరద బాధితులకు పంపారు. ఈ సందర్భంగా కొవ్వూరు శాసనస భ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ వరద బాధితులకు సహాయం చేయ డానికి ముందుకు రావడంహర్షింప దగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి టు మాన్ కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, సిద్ధు, కాకర్ల నారాయుడు, ఆళ్ల హరిబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కడి యం తహసీల్దార్ వారి ఆఫీసు తరుపున విజయవాడ వరద బాధితులకు 2500 భోజనం పాకెట్స్ పంపించినట్టు తహసీ ల్దార్ పోసిబాబు తెలియచేశారు. మంగళ వారం మధ్యాహ్నం వరద ప్రభావిత ప్రాంతాలకు ఆహార పదార్థాలు పంపే వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు.

దాతృత్వంతో దాతలు సహకరించాలి

-వరద బాధితులను ఆదుకునేందుకు కలెక్టర్ షణ్మోహన్ పిలుపు

విశాలాంధ్ర - కాకినాడ : వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపుమేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కాకి నాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసో సియేషన్ అధ్యక్షులు నున్న రామ కృష్ణ, సెక్రటరీ మొగలి నాని, కాకినాడ ఏరియా అధ్యక్షులు మేడరపాటి బాబి రూ. 5లక్షల చెక్కును, పట్టాభి ఓవర్సీస్ సంస్థ వారి తరపున ఆ సంస్థ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ బీవీ వివిఎస్ఏ గోవిందరాజు ఒక లక్ష రూపాయల చెక్కును, ఏపీఎస్డబ్ల్యూసీ సామర్లకోట ఇన్స్పెక్టర్ గోడౌన్లు తర పున బి. శ్రీనివాసరావు ఒక లక్ష రూపాయలు, బాలాజీ ట్రాన్స్పోర్ట్ ప్రొప్రైటర్ వల్లా బాబ్జి పదివేల రూపాయల చెక్కులను సివిల్ సప్లై కార్పొరేషన్ డిఎంతో కలిసి కలెక్టర్ షణ్మోహన్ కలిసి అందజేశారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నిరాశ్రయులైన బాధి తులను ఆదుకునేందుకు దాతృత్వంతో దాతలు ముందుకు రావడం అభినందనీయమని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మో హన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర - పెరవలి : పౌష్టికాహారం తీసుకోవడం వలన ప్రతీఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చునని అంగన్వాడి సూపర్వైజర్ సరో జిని అన్నారు. మండలంలోని నడుపల్లి నల్లా కులవారి పాలెం గ్రామాలలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాలు మంగళవారం నిర్వ హించారు. ఈసందర్భంగా మహిళలకు ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయా గ్రామ సర్పంచ్ లు బీరసత్యవేణి రాజు నల్లాకుల వెంకటేశ్వరావు మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవడం వలన బిడ్డలకు ఎంతగానో ఆరోగ్యకరంగా ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా నడుపల్లిలో అంగన్వాడీ సూపర్ వైజర్ సరోజిని మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు అన్ని గ్రామాలలో పౌష్టికాహార మాసోత్సవాలు జరుగు తాయన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రపంచ వ్యాప్తంగా ఏడు దేశాలలో 1000కు పైగా క్లబ్బులుగా ఏర్పడి సామాజిక సేవలో భాగస్వామిగా నిలిచిన ఏకైక సంస్థ వాసవి క్లబ్ అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఆర్ రవిచంద్రన్ తెలిపారు . కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవిచంద్రన్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచ స్థాయిలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఉచితం గా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషిదాయకమని ఇదే స్ఫూర్తితో వాస వి క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వోలివేటి ఎల్ ఎన్ వి ప్రసాద్ సిగ్నల్ సెక్ర టరీ గ్రంధి గంగాధర ప్రవీణ్ , వైస్ గవర్నర్ నున్న సుందరం రీజన్ చైర్పర్సన్ జయవరపు లక్ష్మి జోన్ చైర్మన్ కేసా సురేష్,కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు మద్దుల సోమరాజు, వాసవి క్లబ్ గెలాక్సీ చైర్మన్ మద్దుల సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు, కొవ్వూరు వాసవి క్లబ్ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, కార్యదర్శి రమాకాంత్ కోశాధికారి గురునాథ్ పాల్గొన్నారు

జిజియుతో యూరోపియన్ వర్సిటీ ఎంఓయుకి సన్నద్ధం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో స్వదేశీ విద్యా ర్థులకు విదేశాలలో ఉన్నత విద్యను అందించేందుకు గోదావరి గ్లోబల్ విశ్వవిద్యా లయం (జిజియు)తో యూ రోపియన్ వర్సిటీ ఎంఓ యుకి సన్నద్ధమౌతుందని జర్మనీలోని ఆర్ డబ్ల్యు టి హెచ్ విశ్వ విద్యాలయం గ్రూప్‌లీడర్, అంతర్జాతీయ అకాడమీలోని భారత కార్యా లయం డైరెక్టర్ డాక్టర్ సందీప్ పి.పాటిల్ అన్నారు. మండలంలోని జీజీయులో గైట్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి .జయానంద కుమార్ అధ్యక్ష తన యూరోపియన్ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా అవకాశాలు అనే అం శంపై మంగళవారం జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో ఉన్న విద్యా అవకాశాలను వివరిం చారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం, హాకింగ్ వర్సిటీలతో ఎంఓయు చేస్తుందని అన్నారు. సభా ధ్యక్షులు ప్రిన్సిపాల్ డాక్టర్ జయా నంద కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన విశ్వవిద్యాలయాల జాబితాలో 19 వ స్థానంలో ఉన్న ఆఖరి విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేయడం వల్ల ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందిపుచ్చుకోవచ్చన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

విశాలాంధ్ర - సీతానగరం: తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానం అని మండల వైద్య అధికారి డాక్టర్ చైతన్య అన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలులో భాగంగా నేడు మండలంలో నిర్వహించారు. దీనిలో తల్లిపాల ఉపయోగం వాటి వల్ల శిశువులకు కలిగే ప్రయోజనాల గురించి బాలింతలకు వివరించారు. అలాగే 38వ జాతీయ నేత్రదానం పక్షోత్స వాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మనం చనిపో యాక మన కళ్లు దానం చేయడం వల్ల మరో జీవితానికి వెలుగును నింప వచ్చు అని అన్నారు. ప్రతీ ఒక్కరూ నేత్ర దానం చేసే విధంగా సంకల్పిం చుకోవాలి కోరారు. అలాగే వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలోని పోలీస్ స్టేషన్‌ను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను తని ఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బం దితో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది పై పిర్యా దులు వస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావర్కర్ల ధర్నా

విశాలాంధ్ర- తాళ్లపూడి: సీఐటీయూ అనుబంధ సంస్థ ఏపి స్టేట్ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు తాళ్లపూడి మండల ఆశా వర్కర్స్ పలు డిమాండ్ల సాధన కోరుతూ పి.ఎచ్.సి ముందు ధర్నా చెసి అనంతరం ఓ వినతి పత్రాన్ని స్థానిక డా. హరిక గుప్తా కు అంద చేశారు. ఒప్పంద్ జీవో లు విడుదల చేసే వరకు రిటైర్మెంట్లు ఆపాలని, కలకత్తా లో ట్రైనీ విద్యార్థి పై అఘాయిత్యానికి పాల్పడ్డ దుండగుల్ని కఠినం గా శిక్షించాలని, మహిళ రక్షణ చట్టం చేయాలని,లైంగిక వేధింపుల నిరోధక కమిటీలని ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లు వినతి పత్రంలో పొందుపరిచారు. ఆశా వర్కర్లు ఏ.రాఘవ, కె.సుధారాణి, విజయకుమారి, సునీత, పోసమ్మ, మణికుమారి తదితరులు పాల్గొన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం మలక పల్లి పిహెచ్‌సి వద్ద జరిగిన ఆశా వర్కర్ల సమా వేశంలో తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు పాల్గొని ఆస్పత్రుల్లో ఫ్రీ డెలివరీ అయ్యేలా చూడాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొ న్నారు. ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సూపర్వైజర్లు ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మామిడికుదురు : అధిక వర్షాల వల్ల ముంపునకు గురైన పంట పొలాల్లో మురుగునీరు తొలగించి రైతులు పంట రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు తెలిపారు. మంగళవారం నగరం గ్రామంలో నీట మునిగిన పొలాలను ,వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు రైతులకి పలు సూచనలు జారీ చేశారు. రైతులు ఈ పంట, ఈకెవైసీ నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ సైంటిస్టు నంద కిషోర్,ఏరువాక కేంద్రం పీడీ వై.జ్యోతిర్మయి, ఏడియే ఏఏవో రాజశేఖర్, ఏఓ జే.మనోహర్, పీ.గన్నవరం ఏడియే ఎస్ జే వి రామ్మోహన్ రావు,మండల వ్యవసాయాధికారిణి బీ.మృదుల, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.లలిత,బీ.కావ్య, రైతులు తాటి ఉదయభాస్కర్‌రావు, ఆనందరావు, శ్రీనివాసరావు, ధర్మారావు పాల్గొన్నారు.

కోనసీమను బంగారు సీమగా చేస్తా

పవన్‌కుమార్ పుట్టినరోజు వేడుకలో ఎంపీ హరీష్ మాధుర్

విశాలాంధ్ర-అమలాపురం : బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్య వర్గ సభ్యుడు నల్లా పవన్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు స్థానిక కొల్లూరి వారి సత్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. అమలాపురం ఎంపీ జీఎం హరీష్ మాధుర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పవన్ కుమార్ చేత బర్త్ డే కేక్ కట్ చేయించారు. పవన్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని కోరారు. తన తండ్రి జీఎంసి బాలయోగి మార్గంలో పయనించి కోనసీమను బంగారు సీమగా చేస్తానని హరీష అన్నారు. మీ అందరి సహకారం కావాలని కోరారు కార్యక్రమం లో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లు చెవిటి మూగ వారికీ చెవిటి మిషన్ లు దుప్పట్లు పంచి పెట్టారు . బీజేపీ నాయకులు మానేపల్లి అయ్యాజి వేమా జనసేన నాయకులు నల్లా శ్రీధర్ టిడిపి నాయకులు నల్లా చిట్టిబాబు నల్లా నాయుడు ధూళిపూడి చక్రం అల్లాడ స్వామి నాయుడు నల్లా స్వామి నల్లా సుబ్బారావు ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షుడు బోనం సత్యప్రసాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవణం వేణు మున్సిపల్ మాజీ చైర్మన్ నల్లా విష్ణు మూర్తిచిక్కాల గణేష్ యాళ్ల నాగ సతీష్ జీవి మాల్ యజమాని మండేల బాబీ దున్నాల దుర్గా బొర్రా ఈశ్వరరావు జంగా అబ్బాయి వెంకన్న గోకరకొండ హరిబాబు ఆశెట్టి ఆదిబాబుజనసేన నాయకులు ఆర్ డి ఎస్ ప్రసాద్ ఏడిద శ్రీను వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్ దొమ్మేటి రాము సుంకర సుధా నామన రాంబాబు దొక్కా నాధ్ బాబు తోలేటి సత్తిబాబు అడబాల తాతకాపు అయితాబత్తుల ఉమా తదితరులు పాల్గొన్నారు

మండలంలో 400 ఎకరాలు నీట మునక

విశాలాంధ్ర - జగ్గంపేట: ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలో 400 ఎకరాలు వరి పంట నీట మునిగింది. మండలంలోని జగ్గంపేట, రామవరం గ్రామాల్లో నీట మునిగిన వరి పంటలను తహసీల్దార్ జె వి ఆర్. రమేష్, మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీరామ్ మంగళవారం సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం నాట్లు వేసి 20 నుండి 40 రోజులు అయ్యిన దృష్ట్యా వీలైనంత త్వరగా నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని పోట సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటడం జరిగిందని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు తెలిపారు.వన మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మంగళవారం జగ్గంపేట కమ్యూనిహెల్త్ సెంటర్ లో వైద్యు లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైద్యులు అడబాల సుగంధి, మాధురి, తేజ, శ్రావణ సంధ్య మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండ

ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : అధిక వర్షాలతో విజయవాడ ముంపునకు గురికావడంతో తీవ్ర అవస్థలు పడుతున్న వరద బాధితులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కిట్లను పంపించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద లోడ్ లారీను సత్యానందరావు జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడం కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధితులకు అండగా ఉంటూ వారి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. అన్ని సహాయక చర్యలు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండటానికి తమ వంతు సాయంగా కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 75వేల టూత్ బ్రష్‌లను,13 వేల హ్యాండ్ వాష్‌ల లోడ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయానికి పంపించినట్టు సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభిరామ్, కంఠంశెట్టి శ్రీనివాస్, జక్కం పూడి వెంకటస్వామి, చీకురుమిల్లి లవరాజు, కాసా సాగర్ పాల్గొన్నారు.

మ్యాజిక్ ఫ్యామిలీకి కాశీ అన్నపూర్ణ సేవా పురస్కారం

విశాలాంధ్ర-ఆత్రేయపురం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ రావులపాలెం రెడ్డి కళ్యాణ మండపంలో శ్రీ కాశీ అన్నపూర్ణ సేవా సమితి వారి సేవా పురస్కారం అందుకుంది. కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు, రాష్ట్ర తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అందజేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఐదుగురు యువకులు అరెస్టు

విశాలాంధ్ర-రావులపాలెం : మండల పరిధిలోని కొత్త కాలనీలో ప్రభుత్వ స్కూల్ ప్రక్కన పేకాట ఆడుతున్న ఐదుగురు యువకులను అదుపు లోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.700 నగదును స్వాధీనపరుచుకున్నారు.. అసాంఘిక కార్యక్రమాల పైన ఎవరికైనా సమాచారం తెలిసి ఉన్న యెడల రావులపాలెం పోలీస్ వారికి తెలియపరచాలని రావులపాలెం. ఇన్స్పెక్టర్ జేమ్స్ రత్న ప్రసాద్ ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీ

విశాలాంధ్ర- అమలాపురం : ఉప్పలగుప్తం మండలం బీమనపల్లి హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని హై స్కూల్ చైర్మన్ గుర్లింక చిన్న ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన సామాగ్రి కోడిగుడ్లు బియ్యం చిక్కీలు పరిశీలించి వారికి కొన్ని సూచనలు చేశారు. ఆయాలకు ఎక్కడా చెత్త లేకుండా ప్రతిరోజు తరగతి గదులు స్కూలు ఆవరణం అంత శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్లింక వెంకన్న బాబు, ప్రధానోపాధ్యాయులు నూకల సత్యనారాయణ, ఆరవ స్వామి నాయుడు, రొయి వెంకటేశ్వరరావు, కామన మధు తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చండి ....

విశాలాంధ్ర-దేవరపల్లి: ఇటీవల కురుస్తున్న వర్షాలకు దేవరపల్లి పల్లంట్ల వెళ్లే రోడ్డు పోలవరం కుడి కాలువ వంతెన సమీపంలో రోడ్డు గుంతలు పడి వర్షపు నీరు గుంతలు నుండి వాహన సాధకులు మోటార్ సైకిల్ సాధకులు పలు అవస్థలు ఇబ్బందులు పడుతున్నారు చీకటి పడితే ఆ గుంతలు దాటా లంటే వాహన సాధకులు భయపడవలసిందే . ఇటువైపు కాలంలో ఇదే రోడ్డు గుంతలు వద్ద ఇటీవల పుల్ల ట్రాక్టర్ తిరగబడి పెను ప్రమాదం తప్పింది. అలాగే రాత్రి సమయాల్లో మోటార్ సైకిల్ సాధకులు గోతుల్లో పడి చిన్న చిన్న గాయాలతో వెళుతున్నారు . ఆ గోతులు పూడ్చి వర్షపు నీరు బయటికి వెళ్లే లాగా చేయాలని వాహన సాధకులు, ప్రయాణికులు కోరుచున్నారు

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

విశాలాంధ్ర-పిఠాపురం : పిఠాపురం బైపాస్ రోడ్డు శ్రీ చైతన్య పాఠశాల ఎదురుగా వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది.కొర్ర సత్యనారాయణ అనే వ్యక్తిని దుండగుడు కత్తితో పొడిచాడు. తనను పొడిచి 1,50,000 గదు ఉన్న బ్యాగుతో పరారీ అయ్యాడని బాధితుడు తెలిపాడు.గత కొంతకాలంగా చిట్ ఫండ్ వివాదం కారణంగా ఈ దాడి జరిగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గాయాలతో వెళ్లి స్థానిక జగ్గయ్య చెరువులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బాధితుడు చేరాడు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని విచారిస్తున్నారు.

రక్తదానం ప్రాణాలు కాపాడుతుంది : ఎమ్మెల్యే సుబ్బరాజు

విశాలాంధ్ర - కాట్రేనికోన : రక్తదానం ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడుతుందని ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజ శ్రేయస్సుకు ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అభినందించారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని చెయ్యేరు దాసులమ్మ గుడి వద్ద జనసేన నాయకులు త్సవటపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే దాట్ల ప్రారంభించారు.ఈ శిబిరంలో రక్తదానం చేయడానికి పవన్ అభిమానులు, కూటమి కార్యకర్తలు, పలువురు దాతలు ముందుకు వచ్చారు. ఈ స్వచ్ఛంద సేవా కార్యక్రమానికి రక్తదాతలు ఉత్సాహంగా వచ్చి రక్తదానం చేయడం ఆనందదాయకమని త్సవటపల్లి నాగభూషణం అన్నారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను ఎమ్మెల్యే దాట్ల నాటారు.ఈ కార్యక్రమంలో చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, నల్లా పవన్, త్సవటపల్లి మణికుమార్, వాండ్రాపు శ్రీనివాసరావు, సంధ్యాల సురేంద్ర, బసవ మురళి, సంగీతం రాము, రాజు, సుధా నాగభూషణం, బలరాం పాల్గొన్నారు.

పీహెచ్‌సీల వద్ద ఆశాల ధర్నా

విశాలాంధ్ర-పెద్దాపురం :ఆశా వర్కర్లకు ఇచ్చిన మినిట్స్ ప్రకారం సత్వరమే జీఓలు విడుదల చేయా లని కోరుతూ మంగవారం పెద్దా పురం అర్బన్, రూరల్ పీహెచ్చీల వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహిం చారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త కమిటీ పిలుపులో భాగంగా సీఐటియు ఆధ్వర్యంలో పులిమేరు,కాండ్రకోట, పెద్దాపురం పీహెచ్సీల్లో యూనియన్ నాయకులు ఈశ్వరి, దాడి బేబీల ఆధ్వర్యంలో పీహెచ్సీల వద్ద ధర్నా నిర్వహించి, వైద్యులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి జరిగిన ఒప్పందం ప్రకారం జీఓలు, సర్కులర్లు విడుదల చేయాలన్నారు. ప్రస్తుత నిత్యావసర ధరలకనుగుణంగా ఆశ వర్కర్లుకు 26వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు తక్షణం ఏర్పాటు చేసి, నోడల్ అధికారులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరత్నం, సీత, వరలక్ష్మి, నాగమణి, లోవలక్ష్మి, ప్రమీల, చంటి, దుర్గ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరంలో ప్రముఖులు

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల పరంపర కొనసాగుతూనే వుంది. రెండవ రోజు మంగళవారం కాట్రేని కోన మండలం చెయ్యేరు లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రముఖులు త్సవటపల్లి నాగభూష ణం సర్పంచ్ చెల్లి సురేష్ సంధ్యాల వెంకటేశ్వరరావు త్సవటపల్లి నారాయణ స్వామి నల్లా పవన్ ఆర్ డి ప్రసాద్ సంధ్యాల సురేంద్ర, కాయల బలరాం త్సవటపల్లి మాణికుమార్, బసవ మురళి పోలిశెట్టి వెంకటరాజు, చిక్కాల నాగేంద్ర మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసారు వారిని పలువురు అభినందించారు.

ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు విశాఖపట్నంలో సెప్టెంబర్ 1,2,3 జరుగుతున్నాయని, ఈ జాతీయ సమితి సమ్మేళనాలకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ సమితి సమ్మేళనాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, రైతు సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ మూడో తేదీన విశాఖలో భారీ బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభ జయప్రదానికి వివిధ సం ఘాల ఆధ్వర్యంలో చలో విశాఖ తరలివెళ్లామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు అమలు చేయాలని, విద్యుత్ స్మార్ట్ మీట ర్లు బిగింపు ఉపసంహరిం చుకోవాలని, విశాఖ స్టీల్‌ను సెయిల్లో విలీనం చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్టు వ్యవస్థ పూర్తిగా రద్దు చేయాలని ,జీవన వేతనం చెల్లించాలని వందేళ్లుగా బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలు గు కోడ్స్ మార్చి శాశ్వత ఉద్యోగాలకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేయడం, సమ్మె చేసే హక్కు లేకుండా చేయడం, ఉద్యోగ నియమకాలు లేకుండా చేయడం, అన్ని కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు నియమించడం, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయ కపోవడం , పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించకపోవడం,తదితర సమస్యల డిమాండ్ల సాధనకై భవిష్యత్తు పోరాటానికే విశాఖలో ఏఐటియుసి అనుబంధ ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభ జరగనున్నదని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి టీ .అన్నవరం, బొబ్బిలి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, బొబ్బిలి సత్య నారాయణ, బం గారు రాజేష్, కటారి సత్య నారాయణ, వడ్డాది శ్రీను, మీసాల చక్రవర్తి, నిమ్మకాయల ఈశ్వర రావు, కె.వి రామయ్య, అనిల్ కుమార్, రాజు, ప్రసాద్, అన్నవరం, రాంబాబు తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

సీపీఐ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర- అమలా పురం : నిత్యావసర వస్తు వులు ధరలు తగ్గించి, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్ట పరచాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ వ్యాప్త ఆందోళన ఈదరపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సెప్టెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రచార ఆందోళన కార్యక్రమం చేప ట్టి ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అధిక ధరలకు తగ్గించాలని కోరుతూ రాష్ట్రముఖ్య మంత్రికు వినతి పత్రం అందచేయాలని రాష్ట్ర పార్టీ పిలుపు నిచ్చింది. ఆ విధంగా 3, 4, 5తేదీల్లో పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించి 6వ తేదీన ఉదయం 10గంటలకు అమలాపురం గడి యారం స్తంభం సెంటరు నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కరపత్రం పంచుతూ ప్రచారం నిర్వహించాలని, తదానంతరం జిల్లాకలెక్టర్ వారి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామని సత్తిబాబు తెలిపారు.

ట్రిపుల్ ఐటీ మెస్ మేనేజర్లు అరెస్ట్

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: ఆర్జీయూకేటీ నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇద్దరు మెస్ నిర్వాహకులను పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ ఎం వీ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీలో అపరిశుభ్రమైన వాతావరణం, నాణ్యత లోపించిన ఆహార అందించడంతో వెయ్యి మంది పైగా విద్యార్థులు రోగాల బారిన పడ్డారు.దీనికి కారణమైన మెస్సులు ఫైన్ క్యాటరర్స్ అండ్ సప్లయర్స్ మేనేజర్ గోగినేని మధుబాబు, అనుష హాస్పిటాలిటీ సర్వీసెస్ మేనేజర్ నవీన్ కుమారులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు సీఐ తెలిపారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు డిస్నీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కొయ్యలగూడెం మండలం బోడి గూడెం పంచాయతీ బర్మెట్ నగర్‌కు చెందిన డిస్నీ అనే విద్యార్థి ఎంపిక అయ్యిందని, విద్యార్థిని తండ్రి సొంగా సూర్య, ఫుట్ బాల్ కోచ్ జే.నాని కమలాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-13 సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు అనంతపురంలో ఎంపికలు నిర్వహించారని, ఇందులో ఆమె ప్రతిభను చూసి కలెక్టర్లు ఎంపిక చేశారన్నారు. మన రాష్ట్రం తరుపున జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలలో ఆమె పాల్గొంటుంద న్నారు. తాడేపల్లి గూడెంలోని ప్రైవేట్ స్కూల్లో డిస్నీ 7వ తరగతి అభ్యసిస్తున్నది. ఈనెల 6వ తేదీ మధ్యప్రదేశ్‌లో పోటీలు జరుగుతాయన్నారు.

ఏలూరు జిల్లా నుంచి వరదబాధితులకు సాయం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా నుండి ఎన్టీఆర్ జిల్లాకు వరద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఏలూరులో గోకుల్ కళ్యాణమండపం, పత్తేబాద లోని కేటరింగ్ సెంటర్లలో అల్పాహారం తయారీ ప్యాకింగ్ పనులను, ఆహార నాణ్యతలను కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం మరో లక్షా 60 వేల ఆహారాల పొట్లాలను ఎన్టీఆర్ జిల్లాకు పంపించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు 1లక్షా 25 వేల ఫుడ్ పాకెట్స్, 1లక్ష పాల పాకెట్స్, లక్ష బిస్కట్ ప్యాకెట్లు,30 వేల బ్రెడ్ పాకెట్స్,50 కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు పంపిచామన్నారు. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఆర్డీఓ ఎన్ఎస్‌కె ఖాజావలి, డీఆర్డీఏ పీడీ విజయ రాజు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, దెందులూరు తహసీల్దార్ సుమతి పాల్గొన్నారు.

భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి

విశాలాంధ్ర - ఏలూరు: వరద ఉధృతి మరలా పెరుగుతున్న దృష్ట్యా గోదావరి నదీతీర ప్రాంతంలో వున్న కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం 5.00 గంటలకు భద్రాచలం వద్ద 38.50 అడుగులకు గోదావరి నీటిమట్టం నమోదైందని, ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

రెండో రోజు బాధితులకు ఆహార పొట్లాలు తరలింపు

విశాలాంధ్ర-భీమవరం: విజయవాడ వరద బాధితులకు సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున వేలాది ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్, బన్నులు, మందులు, బిస్కెట్ ప్యాకెట్లు విజయవాడకు ప్రత్యేక వాహనములలో తరలివెళ్లాయి. ఈ సందర్భంగా విష్ణు కాలేజ్ విద్యాసంస్థ , లైన్స్ క్లబ్ తరఫున, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద క్యాటరింగ్ తయారు చేయించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న క్యాంటీన్లో 500 ఆహార పొట్లాలను సిద్ధం చేయగా, తయారు చేస్తున్న ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించి రుచి చూశారు. భీమవరం శ్రీసత్య సాయి సేవా సమితి రాయప్రోలు చలపతి బృందం 5 వేల బిస్కెట్ ప్యాకెట్లు, రస్కులు, తణుకు సత్య సాయి సేవా సమితి 5 వేల వాటర్ ప్యాకెట్స్ అందించగా, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి విజయవాడ పంపుటకు జెండా ఊపి వాహనాన్ని జిల్లా కలెక్టర్ నాగరాణి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల వేతనాలు తక్షణం పెంచాలి

విశాలాంధ్ర- గండే పల్లి : ఆశా వర్కర్ల వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు, అనంతరం స్థానిక వైద్యా ధికారి నరేష్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు ,ఆశా వర్కర్ల యూనియన్ సంఘ సభ్యులు, సిఐటి జిల్లా ఉపాధ్యక్షురాలు ఈ చంద్రావతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని విషయంపై, రాష్ట్ర యూనియన్ పెద్దలు కూటమి ప్రభుత్వం అధికారులతో చర్చ జరగడం జరిగిందని అన్నారు, ఆ చర్చిలో తప్పకుండా వేతనాలు పెంచే దిశగా చేస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు, ఇప్పటికైనా వారు వేతనాలు పెంచే దిశగా జీవోలు విడుదల చేయాలని, అదే విధంగా పనిభారం పెరగడంతో విలవిల లాడుతున్నామని, ఆశ వర్కర్లకు సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.అదేవిధంగా కలకత్తాలో ఆర్జీకర్ మెడికల్ హాస్టల్ లో వైద్యాధికారిణిపై జరిగిన అత్యాచారం అనంతరం హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు, అదే విధంగా చిన్న పిల్లల నుండి ముసలి వయసొచ్చిన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు, విధులు నిర్వహించే ప్రతి చోటా మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు, మహిళా రక్షణ చట్టం అమలయ్యేలాగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటి ఉపాధ్యక్షురాలు ఈ చంద్రావతి ఆశా వర్కర్ అధ్యక్షులు లలిత, దివ్య, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై వర్క్ షాప్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథకం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి విద్యా శాఖ అధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ఉదయం స్థానిక ఆల్కట్ గార్డెన్స్ లో గల శ్రీ సత్య సాయి గురుకులంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పీఎం పోషణ (ఎండీఎం) డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం పథకంపై పలు అంశాలను కలెక్టర్ జిల్లాస్థాయి వర్క్ షాప్ లో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు అందజేసే మధ్యాహ్నం భోజనం రుచికరంగా శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో పాఠశాలలో భోజనం చేసే వారి సంఖ్య తక్కువ ఉన్న మండలాల ఎమ్ఈవోలు, ఎస్ఎమ్ సి చైర్మన్, ఒక కుక్ కలిసి బృందంగా ఏర్పడి బడి భోజనం మెనూలో మార్పులు ఏమైనా ఉంటే చర్చించి, నివేదిక అందచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అందచేస్తోందని, వారానికి ఐదు రోజుల పాటు ఉడికించిన గుడ్లు, మూడు రోజులు రాగి జావ, మూడు రోజులు వేరుశనగ చిక్కి విద్యార్థులకు ఇచ్చే విధంగా భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు,హార్టికల్చర్ అధికారి డి.సుధీర్, జిల్లా విద్యా శాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వి వెంకట్రాజు, సూపరింటెండెంట్ రాజకుమారి, రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈ వి బి ఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డి ఐ. బి. దిలీప్ కుమార్, శ్రీ సత్య సాయి గురుకులం కరస్పాండెంట్, ఏ. శ్యా మసుందర్, ప్రిన్సిపల్ కే. గుర్రయ్య,కమిటీ సభ్యులు, పి. సోమ సుందర రెడ్డి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ దాడులపై అవగాహన

విశాలాంధ్ర- ఏలేశ్వరం : సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉం డాలని, అప్పుడే వాటిని సమర్థవంతంగా అడ్డుకోగలమని స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ అన్నారు. ఈ మేరకు మండలం లోని విజ్ఞానజ్యోతి కళాశాలలో స్పార్క్ సంస్థ సైబర్ నేరాలు నుండి రక్షించుకోవడంపై అవగాహన కార్యక్రమాన్ని వారు పోలీసు వారితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచు కుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న స్పై కెమెరా దాడులు, ఆన్లైన్ కొరియర్ పేరుతో జరుగు తున్న మోసాలు లైవ్ హ్యాకింగ్ ప్రదర్శనలను, తదితరా సైబర్ అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అప్రమత్తం గా ఉండాలని సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి డైరెక్టర్ వీర వెంకటరమణ, స్పార్క్ కోఆర్డినేటర్స్ రవికిరణ్ ,ఆదిత్య, సాహుల్ వాలంటీర్స్ నాగసాయి, సుధీర్ సుభాషిని, స్వామి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.